# పాఠాలు చెప్పే సమయం ఏదీ?

సిటీబ్యూరో: ప్రధానోపాధ్యాయులపై అదనపు భారం మోపడంతో వాళ్లు తమ విధులు సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నారు. హైదరాబాద్ జిల్లాలో చాలా మంది ప్రధానోపాధ్యాయులు ఇన్‌చార్జీ డిప్యూటీ ఈవోలుగా విధులు నిర్వర్తించాల్సి వస్తున్నది. అంతేకాదు ఒక హెచ్‌ఎం ఒక మండలంలో డిప్యూటీ ఈవోగా ఉంటూనే మరో పోస్టు డీఐవోఎస్‌గా బాధ్యతలు నిర్వర్తించాల్సి వస్తున్నది. ఈ అదనపు భారంలో భాగంగా వాళ్లు వాళ్ల మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లను పరిశీలించాల్సి ఉంటుంది. సిలబస్, టీచర్ల పనితీరు, ఫీజులు వసూళ్లు తదితరపై రిపోర్టు రెడీ చేసి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందించాల్సి ఉంటుంది. ఈ భారం అంతా ప్రధానోపాధ్యాయుల్లపై పడుతున్నది. ప్రస్తుతం జిల్లాలో 24 డీఐవోస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే 12 డిప్యూటీ ఈవోలు ఖాళీగా ఉన్నాయి. వీటితో పాటు గ్రేడ్ –1 హెచ్‌ఎం పదింటిలో 10 ఖాళీగా ఉన్నాయి. 159లో గ్రేడ్ 2 హెచ్‌ఎం పోస్టులో 32 పోస్టులు ఇన్‌చార్జీల కిందనే నడుస్తున్నాయి. పని ఒత్తిడితో చాలా మంది ప్రధానోపాధ్యాయులు పిల్లలకు పాఠాలు చెప్పడానికి కూడా వారానికోసారి సమయం దొరుకుతున్నది. ఇటువంటి పరిస్థితుల్లో విద్యార్థులు నష్టపోతారని నిపుణులు చెబుతున్నారు.

నమస్తే తెలంగాణ
హైదరాబాద్
హైదరాబాద్ - మేడ్చల్
I | హైదరాబాద్, శనివారం 21 జూన్ 2025 | HYDERABAD




వేతనాల విషయంలో తమకు అన్యాయం జరుగుతున్నదంటూ.. నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులు శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో యూనియన్ అధ్యక్షుడు ఎం. వెంకటేశ్, నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వి. ప్రవీణ్ కుమార్, కోశాధికారి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. -ఖైరతాబాద్




బేగంపేట విమానాశ్రయం(ఫైల్)

## నిషేధం ఉన్నా
# ప్రైవేట్ జెట్‌లకు అనుమతి!
### బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి జోరుగా విమానాలు

**భయం గుప్పిట్లో సమీప ప్రాంతాల జనం**

హైదరాబాద్, జూన్ 20 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో చట్ట విరుద్ధంగా ప్రైవేట్ జెట్లు, హెలీకాప్టర్ల రాకపోకలు సాగిస్తున్నాయి. వాణిజ్యయాన(కమర్షియల్) విమానాలపై నిషేధం ఉన్నప్పటికీ పలువురు ప్రముఖులు వాణిజ్యేతర విమానాలుగా తప్పుడు పత్రాలు సమర్పించి ఈ విమానాశ్రయం సేవలు వినియోగించుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. అయితే, ఈ విమానాశ్రయం జనావాసాల మధ్య ఉండడంతో సమీప ప్రాంతాల జనం తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

### 2008 ఒప్పందానికి విరుద్ధంగా

విమానయాన మంత్రిత్వశాఖ, శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం మధ్య 2008లో కుదిరిన ఒప్పందం ప్రకారం బేగంపేట్ విమానాశ్రయం నుంచి ఎటువంటి కమర్షియల్ ఫ్లైట్స్ సేవలు కొనసాగించకూడదు. ప్రభుత్వ ప్రముఖులు, పోలీస్, రక్షణ రంగం సహా నాన్- కమర్షియల్‌కు సంబంధించిన ఇతర విమానాలకు మాత్రమే అనుమతి ఉంది. అయినా అక్కడ నిత్యం చిన్నతరహా కమర్షియల్ ఫ్లైట్లు రాకపోకలు సాగిస్తున్నాయి. ఎంతోకాలంగా ఇది జరుగుతున్నా ఎవ్వరూ పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఇటీవల అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం అనంతరం అందరి దృష్టి బేగంపేట ఎయిర్‌పోర్టుపై పడింది. చుట్టూ దట్టమైన జనావాసాల మధ్య ఈ విమానాశ్రయం ఉండడంతో స్థానికులు ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనలకు గురవుతున్నారు. పలువురు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ ప్రముఖులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, సినీనటులు, వారి కుటుంబ సభ్యులు తరచూ ఈ విమానాశ్రయాన్ని వినియోగిస్తున్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన

మిగతా IVవ పేజీలో

# దేహానికి ఆసనం.. ఆరోగ్యానికి సింహాసనం
### అనేక రోగాలకు యోగాతో ఉపశమనం
### థైరాయిడ్, పీసీవోడీ సమస్యలకు యోగాతో చెక్ పెట్టిన పలువురు మహిళలు

**నేడు ప్రపంచ యోగా దినోత్సవం**

సిటీబ్యూరో, జూన్ 20, (నమస్తే తెలంగాణ): మానవుని మనుగడలో యోగా తప్పనిసరైంది. అనారోగ్య, మానసిక సమస్యలతో సతమతమయ్యేవారికి ఆయువుపోస్తున్నది. మరీ ముఖ్యంగా నెలసరి, పీసీవోడీ సమస్యలతో నిత్యం బాధపడే మహిళలకు యోగా సాధనం ఔషధంలా పనిచేస్తున్నది. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ఆసుపత్రుల చుట్టే తిరగాల్సిన పనిలేకుండా ప్రతిరోజూ ఒక గంటపాటు యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నది అక్షర సత్యం. అందుకే మన ఆరోగ్య రక్షణకు దిక్సూచి అయిన యోగా ప్రాముఖ్యతను తెలిపేలా.. ప్రతి ఏడాది జూన్ 21న 'ప్రపంచ యోగా దినోత్సవం' నిర్వహిస్తుండటం గమనార్హం. నేడు యోగా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన పలువురు యోగా ట్రైనర్లతో 'నమస్తే' ముచ్చటించింది.

### యోగా వైపు దృష్టి..

హైదరాబాద్ నగరం అభివృద్ధితో పాటు అనారోగ్య సమస్యలతో ముందుకు దూసుకుపోతుంది. ఒత్తిడికి గురయ్యే ఉద్యోగులు, చరవాణి మోజులో నిద్రకు దూరమవుతున్న రేపటి తరం, నాసికరమైన తిండి, నియంత్రణ లేని జీవనం వంటి సమస్యలతో మానసికంగా, ఆరోగ్యంగా కుంగిపోతున్నారు. వాటి నుంచి తమను తాము రక్షించుకునేందుకు వ్యాయమం, యోగా వైపు తమ దృష్టిని మళ్లిస్తున్నారు. ఇప్పటికే నగరంలోని ప్రధాన పార్కుల్లో స్వచ్ఛంద సంస్థల వాళ్లు సైతం ఉచితంగా యోగా నేర్పిస్తుండటం గమనార్హం. వైద్యులు సైతం రోగి మానసిక స్థితి మెరుగుదల కోసం యోగా చేయాలని సూచిస్తుండటం గమనార్హం. కానీ నగరంలో క్రమం తప్పకుండా యోగా చేసే వాళ్లలో 70 శాతం వరకు, 40 ఏండ్లకుపైబడిన వాళ్లే ఉండటం గమనార్హ ం. యోగా చేయడంలో యువత ప్రాధాన్యత చాలా తక్కువనే చెప్పాలి. దీని కారణంగా చిన్న చిన్న ఘటనలకు కూడా బెంబేలెత్తిపోయి, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతున్నారు. అలాంటివారి

మిగతా IVవ పేజీలో





యోగా డే నేపథ్యంలో ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నటి మీనాక్షి చౌదరి, యువతీ,యువకుల యోగాసనాలు

**నగర ప్రతిష్ట**




2023 జూలైలో అప్పటి బీఆర్‌ఎస్ సర్కారు హయాంలో ఈ ఆకృతిని కోకాపేటలో ఏర్పాటు చేయగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇలా కుప్పకూలింది..

# పొంచి ఉన్న వరద ముంపు!
### కొన్ని చోట్ల నిండుకుండలా చెరువులు
**భారీ వర్షాలు కురిస్తే కాలనీలు, బస్తీలు నీట మునిగే అవకాశాలు**
**పర్యవేక్షణ అధికారుల కరువు -8 నెలలుగా ఎస్‌ఈ పోస్టు ఖాళీ**

*అసలే వర్షాకాలం...చెరువుల సమీపంలో ప్రాంతాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన జీహెచ్‌ఎంసీ మీనమేషాలు లెక్కిస్తున్నది. వాస్తవంగా వర్షాకాలానికి రెండు నెలలు ముందుగానే పెద్ద చెరువులో వరద నీటిని నిల్వ చేసుకునేలా ప్లాన్ చేయాలి. ఎఫ్‌టీఎల్ (పూర్తి స్థాయి నీటి మట్టం) కంటే తక్కువ నీటి నిల్వ ఉండేలా చూసుకోవాలి. కుండపోత వర్షాలు కురిసిన చెరువు అలుగులు మత్తడి పోయకుండా చర్యలు చేపట్టాలి. కానీ ఘనత వహించిన జీహెచ్‌ఎంసీ చెరువుల్లోని నీటి మట్టాలను కనీసం తనిఖీలు చేయడం లేదు. చాలా వరకు చెరువులు నిండుకుండలా మారాయి.*



సిటీబ్యూరో, జూన్ 20 (నమస్తే తెలంగాణ): ముఖ్యంగా సరూర్‌నగర్ పెద్ద చెరువు, కూకట్‌పల్లిలోని ఐడీఎల్ చెరువు, లింగంపల్లిలోని గోపీ చెరువు, ఫాక్స్ సాగర్, నల్లగండ్ల ఇతరత్రా చెరువుల వద్ద ఇదే పరిస్థితి నెలకొంది. ఉన్న ఫలంగా భారీ వర్షాలు కురిస్తే చెరువులు పొంగిపొర్లి పక్కనున్న కాలనీలు, బస్తీలు నీటి మునిగే అవకాశాలు ఉన్నాయి. ఎప్పటికప్పుడు చెరువుల్లో నీటి మట్టం తనిఖీ చేస్తూ తూములు, అలుగుల ద్వారా నీరు దిగువకు వెళ్లేలా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడం...మరో వైపు లేక్ విభాగంలో గడిచిన పది నెలలుగా ఎస్‌ఈ పోస్టు ఖాళీగా ఉండడం చెరువుల పరిరక్షణ, వరద నీటి నివారణపై అధికారుల చిత్తశుద్ధికి అద్దం పడుతున్నది. భారీ వర్షాలు మొదలు కాకముందే అప్రమత్తమై చెరువులపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

### 2020 అక్టోబర్‌లో..

2020 అక్టోబర్‌లో కుండపోత వర్షాలు నగర జనజీవనాన్ని ఉక్కిరిబిక్కిరి చేసిన సంగతి తెలిసిందే.. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ ప్రభుత్వం చెరువుల కట్టల బలోపేతం, తూములు,


మిగతా IVవ పేజీలో

# ఆక్రమణలు నేలమట్టం
### రూ.30 కోట్ల విలువైన స్థలం కాపాడిన రెవెన్యూ అధికారులు

బంజారాహిల్స్, జూన్ 20: కోర్టు ఆదేశాలు ఉన్నాయంటూ నమ్మిస్తూ ఖరీదైన ప్రభుత్వ స్థలంలో వేసిన బ్లూషీట్లను షేక్‌పేట మండల రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ పక్కన షేక్‌పేట మండలం సర్వే నంబర్. 403లోకి వచ్చే టీఎస్ నంబర్ 5, బ్లాక్ హెచ్, వార్డు 10లో సుమారు 2వేల గజాల ఖాళీ ప్రభుత్వ స్థలం ఉంది. గతంలోనే రెవెన్యూ అధికారులు ఈ స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. కాగా, ఈ స్థలం సర్వే నంబర్ 129/104(ఓల్డ్) (403/53 న్యూ) లోకి వస్తుందని, 1000 గజాల స్థలం తమదని, షేక్‌పేట రెవెన్యూ అధికారులు తమ స్థలంలో పనులు చేసుకోనివ్వడం లేదంటూ పవన్‌కుమార్ అనే వ్యక్తి న్యాయస్థానాన్ని ఆశ్రయించి మధ్యంతర ఉత్తర్వులు పొందారు. ఈనెల 15న ఆదివారం కావడంతో భారీ ఎత్తున ప్రైవేటు వ్యక్తులతో వచ్చి స్థలం చుట్టూ బ్లూషీట్లు వేసుకున్నారు. స్థలంలో ఉన్న ప్రభుత్వ హెచ్చరిక బోర్డును తీసి పక్కన పాతారు. ఈ వ్యవహారాన్ని 'నమస్తే'లో 'ఖరీదైన ప్రభుత్వ స్థలం ఆక్రమణ' పేరుతో సోమవారం కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. 'నమస్తే' కథనంపై స్పందించిన జిల్లా కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారులు సమగ్రమైన విచారణ చేయాలని ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన షేక్‌పేట మండల తహసీల్దార్




మిగతా IVవ పేజీలో



జీ హెచ్ ఎం సీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్‌కు వినతి పత్రం ఇస్తున్న ఏఎంసీ బాల్‌రాజ్ తదితరులు

## కార్పొరేటర్ సీఎన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి
### బల్దియా కమిషనర్ ఆర్ వీ కర్ణన్‌కు వినతి

జూబ్లీహిల్స్, జూన్ 20: జీహెచ్‌ఎంసీ 19వ సర్కిల్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ బాల్‌రాజ్ పై దాడికి యత్నించిన రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ బల్దియా కమిషనర్ ఆర్ వీ కర్ణన్‌కు వినతిపత్రం సమర్పించారు. యూసుఫ్‌గూడలోని సర్కిల్ కార్యాలయంలో విధుల్లో ఉన్న ఏఎంసీ బాల్ రాజ్ పై కార్పొరేటర్, అతని అనుచరులు దాడికి యత్నించిన ఘటనలో ఇప్పటికే స్థానిక మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా, శాఖా పరమైన విచారణకు ఇప్పటికే జోనల్ కమిషనర్ హేమంత్‌కు వినతి పత్రం ఇచ్చిన ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు జీ హెచ్‌ఎం సీ కమిషనర్‌కు కూడా వినతి పత్రం సమర్పించారు. జీహెచ్‌ఎంసీ ఉద్యోగులపై, అధికారులపై దాడులు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఏఎంసీ బాల్ రాజ్ కోరారు.

## ఇంటర్వ్యూ వాయిదా
# నిరుద్యోగుల ఆందోళన
### ముందస్తు సమాచారం ఇవ్వకపోవడంపై ఆగ్రహం

వ్యవసాయ యూనివర్సిటీ (హైదరాబాద్) జూన్ 20: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్‌తో పాటు రాష్ట్రంలోని ప్రాంతీయ కేంద్రాల్లో హాస్టల్‌లో పనిచేయడానికి ఖాళీగా ఉన్న 20 అసిస్టెంట్ వార్డెన్స్ పోస్టులకు శుక్రవారం ఇంటర్వ్యూ నిర్వహించాల్సి ఉండగా, అధికారులు రెండు రోజుల ముందు వాయిదా వేశారు. విషయం తెలియని నిరుద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్యాలయం వద్ద అభ్యర్థులకు ఇంటర్వ్యూ వాయిదా వేసినట్లు సెక్యూరిటీ సిబ్బంది తెలుపడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇంటర్వ్యూ వాయిదా వేయడంతో ఆందోళనకు దిగారు. కాగా, త్వరలోనే తేదీ ప్రకటించి.. పోటీ పరీక్ష నిర్వహించి.. అర్హులను ఎంపిక చేస్తామని రిజిస్టర్ విద్యాసాగర్ తెలిపారు. ఎవరూ ఆందోళన చెందవద్దని, అర్హతగల వారు పరీక్షకు హాజరుకావాలని సూచించారు.



అగ్రీ వీసీ భవనం వద్ద ఆందోళన చేస్తున్న నిరుద్యోగులు



ఓ బస్తీలో నీటి తొట్టిని పరిశీలిస్తున్న బల్దియా కమిషనర్ ఆర్ వీ కర్ణన్

# పరిసరాల పరిశుభ్రత అవసరం
### కమిషనర్ ఆర్ వీ కర్ణన్

సిటీబ్యూరో, జూన్ 20 (నమస్తే తెలంగాణ): డెంగీ వ్యాధి ప్రబలకుండా ప్రజలు పరిశుభ్రత పాటించాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ నగర వాసులకు సూచించారు. శుక్రవారం ముషీరాబాద్ సర్కిల్ గాంధీ నగర్, అరుంధతి కాలనీ, కవాడిగూడ పాఠశాల, ఇందిరాపార్కులను సందర్శించారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, డెంగీ, మలేరియా వ్యాధికి గురికాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీవాసులకు సూచించారు. కవాడిగూడ పాఠశాలలో విద్యార్థులతో కమిషనర్ మాట్లాడారు. అనంతరం కమిషనర్ ఇందిరాపార్కును సందర్శించారు. అక్కడ వాకర్స్‌తో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాకర్స్ సమస్యలను పరిష్కరించాలని యూబీడీ అధికారులను ఆదేశించారు.


**గరీబోడి ఇంటిని కూల్చి... ఉన్నోడిని కాపాడుతారా?**

IVలో

# ట్రాఫిక్ నియంత్రణకు హైరేస్ కెమెరాలు
### హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్



సిటీబ్యూరో: నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎత్తయిన బహుళ అంతస్తుల భవనాలపై హై రేస్ కెమెరాలను బిగించి ఈగల్ వ్యూ సేకరిస్తున్నామని హైదరాబాద్ కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. గతేడాది వరకు నగరంలో వాహనాల సగటు వేగం 17 నుంచి 18 కిలోమీటర్లు ఉండేదని, ప్రస్తుతం అది 24 నుంచి 25 కిలోమీటర్లకు పెరిగిందని చెప్పారు.హైదరాబాద్‌లో ప్రస్తుతం 80 శాతం సిగ్నల్స్ ఆటో మోడ్‌లో నడుస్తున్నాయని, దీనివల్ల ట్రాఫిక్ త్వరగా క్లియర్ అవుతోందన్నారు.



గుర్రంగూడలో ఓ డమ్మీ హెలికాప్టర్ దగ్ధం కావడం కలకలం రేపింది. గతంలో ఓ సినిమా కోసం ఈ డమ్మీ హెలికాప్టర్‌ను ఏర్పాటు చేశారని స్థానికులు తెలిపారు. ఆ మూవీ మధ్యలోనే ఆగిపోవడంతో పోచమ్మ టెంపుల్ వెనుక ఉన్న మైదానంలో దీనిని ఉంచగా, దగ్ధమైంది. ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.